# నిస్సీ జయధ్వజము

విడి పత్రిక రూ 8/-

అక్టోబర్ - 2018 | క్రైస్తవ ఆధ్యాత్మిక మాస పత్రిక | సంవత్సరపు చందా రూ. 100/-


## నీకు సహాయము చేసే దేవునివైపు చూడు

పరిశుద్ధ గ్రంథంలో జరిగిన ఒక సంఘటన మీ ముందు ఉంచుతాను దైవజనుడైన ఏలియా సేవచేస్తున్న కాలములో ఇశ్రాయేలు ప్రజలందరు కూడ విచ్చల విడిగా తిరుగుతున్నారు. నిజమైన దేవున్ని ఆరాధించడం మాని, శపించబడిన అనుభవాల మధ్య వారు సాగిపోతున్నారు. దైవజడైన ఏలీయా అహాబురాజు దగ్గరకు వెళ్లి ఈ విధంగా సెలవిచ్చాడు. ఇదిగో నేను ఎవని సన్నిధిలో నిలబడి ఉన్నానో ఆ యెహోవా జీవము తోడు మూడున్నర సంవత్సరాల వరకు ఈ భూమి మీద వర్షము పడదు. ఎందుకంటే నా జనులు నన్ను ఆరాధించడం విడిచిపెట్టి వారు శపించబడినవాటిని ఆరాధిస్తున్నారు. గనుక ఈ దేశాన్ని నేను శపిస్తున్నాను. ఇక వర్షం పడదు పంటలు పండవు కరువుతో ప్రజలు చస్తారు అని ఏలీయా ప్రవక్త రాజు సన్నిధిలో నిలబడి వర్షము పడకుండ ఆజ్ఞాపించాడు. ఎప్పుడైతే వర్షం పడకూడదని ఆజ్ఞాపించాడో వెంటనే ఆకాశం మూయబడింది. భూమి ఎండ వేడికి నెరలు విడిచింది. పంటలు లేక, నీళ్ళు లేక ప్రజలు, పశువులు చనిపోతున్నారు. కరువు నానాటికి అధికం అవుతుంది. ఈ కరువు సమయంలో దైవజనుడైన ఏలీయాతో దేవుడు అంటున్నాడు -ఏలీయా నీవు కెరీతు వాగు దగ్గరకు వెళ్ళి, అక్కడ

నీవు తల దాచుకో కేరీతు వాగు దగ్గర  నీవు దాగి యుండుము. అని ఏలీయాతో దేవుడు చెప్పాడు. ఏలీయా కేరీతు వాగు దగ్గరకు వెళ్లడు. ఆ వాగు దగ్గర నీళ్ళు ప్రవహిస్తున్నాయి. ప్రవహిస్తున్న నీళ్లను ఏలీయా త్రాగుతున్నాడు. దాహం తీర్చుకున్నాడు. ఆకలి అవుతుంది అప్పుడు దేవుడు - ఏలీయా నిన్ను పోషించడానికి నీకు భోజనం పెట్టడానికి నేను కాకులకు ఆజ్ఞపించాను. అప్పుడు  ఏమి జరిగిందో తెలుసా?

**"పిమ్మట యెహోవా వాక్కు అతనికి ప్రత్యక్షమై నీవు ఇచ్చట నుండి తూర్పువైపునకు పోయి యోర్దానునకు ఎదురుగానున్నా కెరీతు వాగుదగ్గర దాగియుండుము ఆ వాగు నీరు నీవు త్రాగుదువు, అచ్చటికి నీకు ఆహరము తెచ్చునట్లు నేను కాకోలములకు ఆజ్ఞాపించితినని అతనికి తెలియజేయగా అతడు పోయి యెహోవా సెలవుచొప్పున యోర్దానునకు ఎదురుగా నున్నకెరీతు వాగు దగ్గర నివాసం చేసెను అక్కడ కాకోలములు ఉదయమందు రొట్టెను అస్తమయమందు రొట్టెను మాంసమును అతనియొద్దకు తీసికొనివచ్చుచుండెను అతడు వాగు నీరు త్రాగుచు వచ్చెను.**

**1రాజులు 17:2,6**

ఏలియాను కెరీతువాగు దగ్గరకు దేవుడే పంపించాడు. దేవుడు ఆహారమును కాకులతోపంపుతున్నాడు. ఎందుకు మనుషులు లేరా? మనుషులందరు కరువులో ఉన్నారు వారికే తినడానికి ఆహరము లేదు. ఒక వేళ మనుష్యునికి రొట్టెను ఇచ్చి ఏలియాకు ఇవ్వమంటే ఇతనే దారిమధ్యలో తినేస్తాడు. అందుకే దేవుడు కాకులను వాడుకుంటున్నాడు. కాకి ప్రతి రోజు ఉదయము, సాయంత్రము ఏలియాకు రెట్టెను, మాంసమును తీసుకొనివెళ్తుంది. ఏలీయా చక్కగ రొట్టె, మాంసమును తింటున్నాడు నీళ్ళు త్రాగుతున్నాడు ఈ విధంగా తన ఆకలిని తీర్చుకొనుచుండగా వర్షం ఒకరోజు లేనందున కెరీతు వాగు నీటిప్రవాహం ఆగిపోయింది. గనుక ఏలీయాకు త్రాగడానికి ఇప్పుడు నీళ్ళు లేవు. దేవుడు అంటున్నాడు - నీకు దాహము అవుతుంది కదా? నీ దాహము తీర్చడానికి నీ ఆకలి తీర్చడానికి నేను ఒక విధవరాలికి ఆజ్ఞాపించాను. విధవరాలు నిన్ను పోషిస్తుంది నీవు అక్కడికి వెళ్ళుమని చెప్పగా ఏలియా అక్కడికి వెళ్ళాడు. చూడండి ఆ కెరీతు వాగుదగ్గర ఉన్నాంత కాలము ఏలీయా చాల సంతోషంగా ఉన్నాడు. రొట్టెను,

మాంసమును తింటున్నాడు, నీళ్ళు త్రాగుతున్నాడు. నిద్రపోతున్నాడు ఏ కలవరము లేదు కరువు కాలంలో దేవుడు తన సేవకునికి ఆహరము పెట్టి దాహాన్ని తీర్చి, సేవకుని ప్రాణాన్ని దేవుడు కాపాడాడు.

ఇప్పుడు మనము గమనించవలసిన విషయము ఏమిటంటే కెరీతువాగు ఏలియా దాహాన్ని తీర్చుతుంది. దాహాన్ని తీర్చుతున్న కేరేతువాగును చూచి కేరేతువాగును మ్రొక్కి కెరీతువాగు వర్షం లేని కాలంలో నా దాహం తీర్చావు. కేరేతువాగు నీవు ఎంత మంచిదానవు. నీవువాగు దేవుడవే కాకులార ఈ కరువు కాలంలో నా ఆకలి తీర్చుతున్నారు. కాకులార మీరు నాకు దేవునితో సమానం. అని కాకులను మ్రొక్కకుండా వాగును చూడకా తనకు సహాయం పంపుతున్నా ఆకాశమందున్న దేవుని వైపు ఏలీయా చూస్తున్నాడు. తనకు తన దాహం తీర్చిన వాగు ముఖ్యమా? తన ఆకలి తీర్చిన కాకులు ముఖ్యమా? లేక ఆవాగులో నీటిని ప్రవహింపచేసి, కాకుల ద్వార ఆహరాన్ని పంపుతున్నా దేవుడు ముఖ్యమా? ఏలియ ఎవరిని చూచాడు? మన స్వభావం ఎలా ఉంటుందంటే కాకులను చూస్తాము. నీ ద్వారా మా సమస్య తీరింది. ఇదిగో ఈ వాగుద్వారా నా దాహం తీరింది, నా బ్రతుకు మారింది. వీరి ద్వారా నేను దీవించబడ్డనయ్యా అని చెప్పి మనజీవితంలో ఆశీర్వావాదానికి కారకులుగా ఉండడానికి ఎవరినైతే దేవుడు వాడుకుంటాడో వారిని మనముచూస్తాము. ఆకాశమందున్నా దేవుని మనముచూడలేము. మీ దాహాన్ని తీర్చేమనుష్యులుంటారు, ఈ లోకంలో నీ ఆకలితీర్చే మనుష్యులుంటారు. వారు మీ చుట్టు ఉన్నప్పుడు నీవు వారి వైపు చూడకూడదు. దాహం తీర్చడానికి ఆకలి తీర్చడానికి ఆ వ్యక్తిని దేవుడు వాడు కున్నాడు అయితేనీవు ఆవ్యక్తిని చూడకూడదు. ఆ దేవున్ని మాత్రమే చూడాలి.

ఏలియాను దేవుడు ఒక విధవరాలు దగ్గరకు పంపించాడు అక్కడికి వెళ్లిన తరువాత పరిస్థితి ఘోరముగా ఉంది. ఇప్పుడు చూడండి ఆ విధవరాలును దేవుడు ఆశీర్వాదించాడు. సేవకుడు చెప్పినట్లుగా చేసింది. మొదటి అప్పం సేవకునికి ఇచ్చి దీవించబడింది. ఆమె ఇంట్లో ఏలీయా పోశించబడుతున్నాడు

ఆ విధవరాలిని దేవుడు వాడుకుంటున్నాడు. అక్కడ ఆ విధవరాలిని చూచి ఆ విధవరాలు ద్వారా ఏలీయాకు సహాయం దొరుకుతుంది గనుక విధవరాలే నాకు దేవుడని అన్నాడా? విధవరాలు ఇంట్లో ఉన్నా, ఆమె సేవకుని పోషించడానికి కష్టపడుతున్నా  ఈ విదవరాలే నాకు దేవుడు, దేవత అని ఏలీయా అనలేదు ఏలియను పోషించడానికి  దేవుడు విధవరాలును వాడుకున్నాడు. ఇప్పుడు దేవుడు ఏలియకు కరువులో సహయం చేసాడా లేదా? చేసాడు. మనకు సహయము చేసే దేవుడు మనకు ఉన్నాడు మనము వాగులను, కాకులను చూడకూడదు. తాత్కలికంగా వాడబడుతున్నా మనుష్యులను చూడకూడదు ఆకాశమందున్నా యేసు వైపే మనం చూడాలి. ఎన్ని కష్టాలు, బాధలు, బలహీనతలు, నిందలు, అవమానాలు, ఎంత కరువచ్చిన ఖడ్గమే మనమీదికి వచ్చిన మనము చూడగలిన దేవుడు యేసు మాత్రమే.

గమనించండి ! దేవుని బిడ్డలు కొందరు మనుష్యుల వైపు చూసేవారుగా వారి మాట వినేవారిగా వారి మాట నమ్మినంతగా దేవుని మాట, సేవకుని మాట నమ్మరు, వినరు. మనుష్యుల సహయం కావాలనుకుంటారు. నేనంటాను నరమాత్రుడు నీకు ఏమి చేయగలడు? చేయగలిగిన దేవుడు ఒకడు ఉన్నాడు ఆయనను మనము నమ్ముకున్నాము మనం ఆరాధిస్తున్నాము ఆయనను వెంబడిస్తున్నాము. నీ బలహీనతలు చూచి నీకు సహయము చేస్తాను అని దేవుడు సెలవిస్తే నీ సహాయం వద్దు ప్రభువా! నాకు మనుష్యుల సహాయమే కావాలి.  నాకు వాగు సహాయం కావాలి, కాకి సహాయం కావాలి అంటావా?

అబ్రాహాము భార్య శారా తనకు పిల్లలు లేరని తన దగ్గర పని మనిషిగా ఉన్న హాగరును భార్యగా ఇచ్చింది. హగరు గర్భవతి అయింది ఒక చక్కని కుమారుని కన్నది. ఈమె ఎప్పుడైతే కుమారున్ని కన్నదో శారను బాధపెట్టడం, ఏడ్పించడం మొదలుపెట్టింది. దేవుడు శారా ప్రార్థన ఆలకించి తనకు కూడా కుమారునిచ్చాడు. అతని పేరు ఇస్సాకు. అయితే గమనించండి ఈ హాగరు ఆమెకు పుట్టిన కుమారుడు ఇష్మాయేలు శారాను, శారాకుమారుడైన ఇస్సాకును చూచి హేళనచేయడం,

నవ్వడం సూటిపోటి మాటలు మాట్లాడడం ఇది శారా భరించలేక అబ్రాహాముని పిలిచి - ఈ హగరు దాసి నా ఇంట్లో ఉండడానికి వీలులేదు ఈమెను నా ఇంటి నుండి వెల్లగొట్టు అని అతనితో చెప్పింది. అబ్రహాముకు చాలా భాద అయింది ఇలా అబ్రహాము భాదపడుతున్న సమయంలో ఆకాశమందున్న దేవుడుచూచి అబ్రహాముతో - అబ్రాహాము! నీ భార్యయైన శారా మాట విను అని దేవుడు చెప్పాడు.

**అయితే దేవుడు ఈ చిన్న వానిని బట్టియు నీ దాసిని బట్టి నీవు దు:ఖపడవద్దు. శారా నీతో చెప్పు ప్రతి విషయంలో ఆమె మాట వినుము ఇస్సాకు వలన అయినదే నీ సంతానమనబడును. అయినను ఈదాసి కుమారుడును నీ సంతానమే గనుక అతన్ని కూడా ఒక జనముగా చేసెదనని అబ్రహాముతో చెప్పెను. కాబట్టి తెల్లవారినప్పుడు అబ్రహాం లేచి ఆహారమును నీళ్ళ తిత్తిని తీసుకొని ఆ పిల్లవానితోకూడా హాగరునకు అప్పగించి ఆమె భుజముమీద వాటిని పెట్టి ఆమెను పంపించెను. ఆమె వెళ్ళిబెయేర్షెబా అరణ్యములో ఇటు అటు తిరుగుచుండెను. ఆదికాండము 21:12,14**

నీ భార్య చెప్పినట్లుగా ఆమెను ఇంటిలోనుండి పంపివేయు. ఇక్కడ శారాతో దేవుడు ఏకీభవించాడు ఆత్మసంభంధులతో దేవుడు చేతులు కలుపుతాడు కాని శరీరసంభందులతో దేవుడు చేతులు కలుపడు. హగరు ఎవరో తెలుసా శరీరసంబందమైన స్వభావముగలది. అసూయా, ద్వేషం, పగ, మచ్చరం కలిగి ఉంది. ఇప్పుడు శారా పక్షమున దేవుడు నిలబడి శారమ్మ ఏదైతే చెప్పిందో ఆప్రకారమే హగరును బయటకు పంపివేయు. దేవుడు చెప్పినట్లుగా నీళ్ల తిత్తిని ఆమె భుజం పైపెట్టి పిల్లవాన్ని చంకను ఎత్తి హగరును ఇష్మాయేలును ఇంటిలోనుండి పంపిస్తున్నాడు అబ్రాహాము. అరణ్యంలో ప్రయానమై వెళ్తుంది హాగరు దారిలో పిల్లవానికి నీళ్ళు త్రాగించింది తాను నీళ్ళు త్రాగింది. ఈ ప్రయాణంలో తీసుకొని వచ్చిన నీళ్లతిత్తిలో నీళ్ళు అయిపోయాయి. గమనించండి నీళ్ళు అయిపోయిన తరువాత ఆమెకు ఆ పిల్లవానికి దాహం అవుతుంది. చాలా తీక్షణమైన ఎండ. పిల్లవాడు ఏడుస్తున్నాడు

ఆమె ఏడుస్తుంది. ప్రయాణం చేసి కొంతదూరం వెళ్ళాక ప్రయాణంచేయలేక ఆమె చిన్న పొదక్రింద పిల్లవాన్ని పడవేసింది. ఆ పిల్లవాని చావు నేను చూడలేనని. కొద్దిదూరం వెళ్లి ఎలుగెత్తి ఏడుస్తుంది. ప్రభువా నా పరిస్థితి ఏమిటి? నా బాబు పరిస్థితి ఏమిటి? నా కుటుంబం పరిస్థితి ఏమిటి? అయ్యా అరణ్యంలోకి వచ్చాను. పిల్లవాడు కూడా ఏడుస్తున్నాడు. అరుపులకేకలు వినిపిస్తున్నాయి. ఆ పిల్లవాడు ఏడవడం ఆకాశమందున్నా దేవుడు చూచి **అటువలే ఆత్మయు మనకు సహాయము చేయుచున్నాడు** కదా సహాయంచేసే దేవుడు దిగివచ్చి హగరు నీకేమి సంభవించింది, హగరు నీకేమైనది.

ఏమి జరిగిందో దేవునికి తెలియదా? ఏమి జరుగుతుందో దేవునికి తెలియదా? మానవుని చరిత్ర నీ చరిత్ర నా చరిత్ర దేవునికి తెలియదా? దేవుడు ఏమి తెలియనట్లుగా అంటున్నాడు. హాగరు నీవు ఏడ్వడానికి, సొమ్మసిల్లడానికి, కారణం ఏమిటి? నీకు ఏమి సంభవించింది . సమస్తం ఎరిగిన దేవుడు ఆమెకు సహాయం చేయడానికి ఎండలో దిగివచ్చాడు. ఎండ అనగా శ్రమ. మన దేవుడు మనదగ్గరకు ఎప్పుడు వస్తాడో తెలుసా? మన శ్రమలో మనకు సహాయంచేయడనికి దిగివస్తాడు. **భయపడకుము నీవు లేచి ఆచిన్నవాన్ని లేవనెత్తి నీ చేత పట్టుకొనుము వానిని గొప్ప జనముగా చేసెదనని ఆమెతో అనెను. మరియు దేవుడు ఆమె కన్నులు తెరచినందునా ఆమె నీళ్ళఊటను చూచి వెళ్ళి ఆ తిత్తిని నీళ్ళతో నింపి చిన్నవానికి త్రాగనిచ్చెను.** దేవుడు అంటున్నాడు నీవు ఏ పిల్లవాని పడవేసావో ఆ పిల్లవాన్ని ఎత్తుకో నీ కోసం నేను నీటి ఊటను చీలుస్తాను నీ దాహన్ని నీ పిల్లవాని దాహాన్ని నేను తీర్చుతాను అని చెప్పి ఒక ఊటను ఉబికింపజేసి ఆమె కన్నులకు కనబడునట్లుగా చేసి వారి దాహం దేవుడు తీర్చాడు. అప్పటి వరకు ఆమె కన్నులు మూయబడి ఉన్నాయి. ఆ ఊట కనబడలేదు దేవుడు ఆమె కన్నులు తెరచినందువల్ల ఆ నీటి ఊట కనబడింది.

దేవునికార్యాలు మన కన్నులకు కనబడవు, చెవులకు వినబడవు, మన హృదయానికి గోచరంకావు. మన హృదయానికి గోచరంకాని కార్యాలు, మనం

ఎప్పుడు వినలేని మాటలు, అద్భుతాలు మన దేవుడు చేయగలడు. ఆమె కన్నులకు ఆప్పటి వరకు ఊట కనబడలేదు కారణం ఏమిటంటే ఆమె కన్నులు గుడ్డితనంలో ఉన్నాయి. అహంకారంతో, ఈర్షతో, పశ్చతాపంలేని జీవితంలో ఉంది. ఎప్పుడైతే పశ్చతాపం కలిగిందో దేవుడు ఆమెకు కన్నులు తెరచి ఈ ఊట కనబడునట్లు చేసాడు. అప్పుడు ఆమె దాహం ఆ పిల్లవాని దాహం తీరింది. ఆమెకు దేవుడు సహాయం చేసాడా లేదా? **ఆయన మనకు సహాయం చేసే దేవునిగా ఉన్నాడు.** నీవు ఎలాంటి పరిస్థితిలోవున్నా ఆయన మనకు ఖచ్చితంగా సహాయంచేస్తాడు.

హాగరుకు దేవుడు సహయం చేసాడు. ఇంటిలోనుండి శారమ్మ పొమ్మని చెబితే దేవుడు పంపివేయు అని శార్మతో ఏకీభవించాడు అలాంటి దేవుడు ఎందుకు పట్టించుకోవాలి పంపేయి అని చెప్పాడు కదా ఇంకా హగరును ఎందుకు పట్టించుకోవాలి? నీ కన్నులు తెరవడానికే, నీ కన్నులు తెరవడానికే. హాగరును పంపడం ద్వారా హాగరుకు పశ్చాతాపం కలిగింది. హగరు ఇంట్లో ఏడ్చిందా? ఇంట్లో గర్వంగా మాట్లాడింది, డంభంగా మాట్లాడింది, నీవు ఎంత అని శారమ్మతో ఎదురుగా మాట్లాడింది. ఇంట్లోనుండి బయటికి వెళ్లి ఎండలో నిలబడ్డ తరువాత ఏడ్చింది తన కన్న కొడుకు చచ్చిపోతుంటే అప్పుడే దు:ఖంవచ్చి ఏడ్చింది.

కొన్ని సార్లు మనకు కష్టాలు రానిది, బాధలు రానిది మనకు ఏడ్పురాదు. అందుకే కష్టాలు రావాలి, బాధలు రావాలి, శ్రమలు రావాలి ఎందుకో తెలుసా? నీకు పశ్చాతాపం, రావాలి కన్నీరు రావాలి, నీకు ప్రసావేదన రావాలి, నీకు విరిగినలిగిన హృదయం రావాలి అందుకే కొన్నిసార్లు నీ జీవితంలో శ్రమలను దేవుడు అనుమతిస్తాడు. నీ కన్నులు తెరవడానికే, నీ దాహం తీర్చడానికే, నిన్ను ఒక గొప్ప జనంగా చేయడానికే దేవుడు నిన్ను అరణ్యంలాంటి పరిస్థితులగుండా నడిపిస్తాడు. శారాను హాగరు ద్వారా విరుగగొట్టాడు, హాగరును అరణ్యంలోకి తీసుకువెళ్లి తన కుమారున్ని చావు బ్రతుకులో చూసినప్పుడు ఆమె హృదయం విరుగిపోయింది. దేవునికి కావలసింది మన హృదయం. ప్రభువు అంటున్నాడు

మీలో ఉన్న రాతి హృదయాన్ని తీసివేసి నేను మీకు మాంసపు హృదయాన్ని ఇస్తాను. మీ మీద శుద్ధ జలము చల్లుతాను. హాగరు ఊటలు చూసింది ఆ నీళ్ళు త్రాగిన తరువాత పిల్లవాడు హాగరు బ్రతికారు.

తరువాత ఆ ఊటదగ్గరే ఆమె నివసించింది. గొప్పజనముగా అక్కడ అరణ్యంలో ఆమె సంతానం అభివృద్ధి జరిగింది. ఇపుడు ఏమి చేయాలి హగరు ఆ ఊటను చూసి పూజించాలా? ఆ ఊటను సృష్టించినా దేవాది దేవుని ఘనపరచాలా? ఈ ఊట తన దాహాన్ని తీర్చింది, తన ప్రాణమును నిలిపింది. అయితే ఆ ఊటను చూడకుండ తనకు సహాయంచేసి తన దాహాన్ని తీర్చిన తనను తన పిల్లవాన్ని బ్రతికించిన ఆ ఊటను సృష్టించినా జీవంగలిగిన దేవుని వైపుచూసింది. మనం చూడవలసింది నీటి ఊటకాదు. నీటి ఊటను సృష్టించిన జీవముగల దేవున్ని చూడాలి. ఈ రోజు నీ చూపు ఎటు వైపువుంది? ఊట దిక్కు చూస్తున్నావా? కాకిని చూస్తున్నావా? వాగును చూస్తున్నావా? విధవరాలును చూస్తున్నావా? లేక సహాయం చేయగలిగిన పరమతండ్రి అయిన దేవునివైపు చూస్తున్నావా? వాగులను, కాకులను, ఊటలను, విదవరాలును చూస్తే నీకు సహాయం దొరుకదు. సర్వం చేయగలిగిన ఆ దేవాదిదేవుని వైపు నీ దృష్టి కేంద్రికృతంచేసి, ఆయనవైపే చూచి ప్రభువా! నీవుతప్ప ఆకాశమందు నాకెవరున్నారు? నేను నీవైపే చూస్తున్నానయ్యా! అని ఆయనవైపు నీవు చూడగలుగుతే నీ జీవితంలో గొప్పకార్యాలు జరగడం నీవు కన్నులారా చూస్తావు. ఆయన వైపే మనం చూచుదుము గాకా! ఆయన చిత్తమే మనం చేయుదుము గాకా.

రూతు ఎవరు? మోయాబీయురాలైన స్త్రీ. మోయాబీయులు శపించబడిన వంశపువారు. ఈ మోయాబీయురాలు అత్తతోపాటు బయలుదేరి వస్తున్నది. ఓర్ప తన జనుల యొద్దకు తిరిగిపోయింది. ఏ అన్యకుటుంబం నుండి వచ్చిందో అక్కడికి ఏ దేవుని దగ్గరి నుండి వచ్చిందో ఆ దేవుని దగ్గరకు ఓర్పా వెళ్ళిపోయింది. నీవు కూడా నీ తోటి కోడలు వెంబడి వెళ్ళు  అని నయోమి రూతుతో అనగా అందుకు

రూతు నా వెంబడి రావద్దు నన్ను విడిచిపెట్టుమని నన్ను బ్రతిమాలుకోవద్దు. నీవు వెళ్ళే చోటుకే నేను వస్తాను, నీవు నివసించుచోటనే నేను నివసిస్తాను, నీ జనమే నా జనము నీ దేవుడే నా దేవుడు, నీవు మృతిపొందు చోటనే నేను మృతిపొందెదను. అని గొప్ప తీర్మాణముతో అత్తను వెంబడించింది. పెద్ద కోడలుకు చిన్నా కోడలుకు ఉన్నా వ్యత్యాసం చూసారా? పెద్ద కోడలు గురించి నయోమి ఏమంటుంది ఆమె జనులయొద్దకు వెళ్ళిపోయింది. చిన్నకోడలును చూచి నీవు నా వెంట ఎందుకు వస్తావు? నీ జనం దగ్గరకు, నీ దేవుని దగ్గరకు వెళ్ళు నా వెంటరావద్దు. నయోమి స్పష్టంగా చెప్పింది నీ జనము దగ్గరకు నీవు వెళ్ళు రూతు అంటుంది నాకు ఇంకా వేరే జనము లేరు నీ జనమే నాకు జనము నీ దేవుడే నాకు దేవుడు. నేనంటాను యౌవనకాలంలో భర్త చనిపోయిన తరువాత అత్త ఆరాధిస్తున్నా దేవుని ధూషించి, విడిచిపెట్టాలి. చిన్న ప్రాయంలో నా భర్త ప్రాణాలు తీస్తావా? నీకు కన్నులున్నాయా? నీకు మనస్సు ఉందా? నీవు దేవుడవేనా? మా బ్రతుకులతో ఆటలాడుకుంటున్నావా? అని దేవున్ని దూషించాలి. కడుపు నిండారా భోజనం ఉన్నా ఆకలి ఏలా వుంటుందో తెలుసుకోవాలి. మనకు వస్త్రం ఉన్నా వస్త్రంలేనివారికి ఎంతబాధ ఉంటుందో తెలుసుకోవాలి. గమనించండి మనకు ఏ బాధ లేకపోయినా ఆ బాధగ్రహించగలిగిన మనస్సు మనకు ఉండాలి.

కానిరూతు తన భర్త చనిపోయిన తరువాత తనకు వచ్చిన కష్టాలను చూస్తూ ఏడ్చుకుంటు కూర్చుందా? లేకా జీవంగల దేవుని వైపు చూచి ఓదార్పుపోంది సమాధానంతో నయోమితో వెళ్ళిందా? కష్టాలను చూసిందా? దేవున్ని చూసిందా? కష్టాలను చూడలేదు ఆమె దేవుని మాత్రమే చూసింది. మనకు ఉన్న బాధలను చూసుకుంటూ ఏడ్వకూడదు. **మన జీవితంలో సహాయం చేయగలిగిన దేవుడు ఉన్నాడు.** ఆయన వైపు చూచి మనము ధైర్యము తెచ్చుకొందుము గాకా

రూతు ఆయన వైపే చూసింది. ముసలి తనంలో ఉన్నా నయోమిని

చూడలేదు దేవుని చూసింది గనుక దేవుడు ఆమె జీవితాన్ని విప్లవాత్మకంగా మార్చి బోయాజు అనే ధనవంతునితో వివాహంచేయించి. తన గర్భం నుండి దావీదు, దావీదు సంతానంలో యేసుప్రభువు జన్మించాడు. చరిత్ర లేని ఆమెకు దేవుడు చరిత్రను సృష్టించిపెట్టాడు. ప్రియమైన దైవజనాంగమా! ఈ రోజు మీరు ఎవరి వైపు చూస్తున్నారు? మనలను సృష్టించి మనకు సహాయం చేయాలని మన మీద తన దృష్టి నిలిపిన ఆ యేసయ్య వైపే మనం చూచుదుము గాకా. అటువలే ఆయన మన బలహీనతలు చూచి మనకు సహాయం చేయునుగాక! ప్రభువు మిమ్మును దీవించునుగాక!

**మీరు పత్రికయొక్క చందాను మనియార్డరు ద్వారా పంపగోరినట్లయితే "నిస్సీజయధ్వజము, నిస్సీ మినిస్ట్రీస్, శాస్త్రీనగర్, నిర్మల్ 504106" అనే అడ్రస్సుకు పంపించండి. మీ అడ్రస్సులో ఏదైనా మార్పు ఉన్నయెడల లేక క్రమముగా పత్రిక మీకు అందనియెడల మాకు వెంటనే తెలియజేయగలరు. మీకు పత్రికా ఆశీర్వాదకరంగా ఉన్నట్లయితే ఇతరులకు ఈ పత్రికను పరిచయం చేయండి.**

**దేవుడు మిమ్ములను దీవించునుగాక...**


# సేవకుల సదస్సు

## ప్రతి నెల మూడవ సోమవారము

## నిస్సీప్రార్ధనా మందిరము (నిర్మల్) లో జరుగుతుంది

**దైవ సేవకులకు సేవకురాండ్రకు మా ప్రేమపూర్వక ఆహ్వానము**

సమయం : ఉదయం 10 గం॥నుండి మధ్యాహ్నం 2 గం॥ల వరకు

**ఈ పరిచర్య నిమిత్తం కానుకలను, చెక్కులను, డిడిలను ఈ అడ్రస్సుకు పంపగలరు**

M.Jayaraju
SBI-Bank Branch: Nirmal
A/c No: 31665876753 IFSC Code: SBIN0006405

# నిస్సీ

## పాటల సి.డి.లు

1. నా దాగుచోటు నీవే
2. మహోఘనుడా
3. ఇంపైన సువాసన
4. కృతజ్ఞతార్పణలు
5. నా గమ్యము నూతన యెరుషలేము
6. ఇశ్రాయేలు దేవా
7. స్తోత్రార్పణ

## మా పుస్తక ప్రచురణలు

1. క్రైస్తవ కుటుంబం
2. నిస్సీ వర్తమానాలు
3. బ్రతుకు బ్రతుకుగా మారుట
4. ఆశీర్వదించబడిన గృహము

## విసిడిలు మరియు డివిడిలు

1. నేను మీకు క్షేమము కలుగజేసెదను
2. మలిన వస్త్రాలు
3. నాకు దీవెన దయచేయుము
4. నీ సూర్యుడికను అస్తమింపడు
5. ధైర్యము తెచ్చుకొనుము
6. నిరీక్షణ
7. నిన్ను నడిపించును
8. సౌందర్యము
9. ఐక్యత
10. ఆలోచన
11. సిలువను మోయుట
12. జయించిన వారికి ఆశీర్వాదము
13. దేవుని ఆత్మను నెమ్మది పరచుట
14. పైకి లేపు వాడు
15. షిత్తీము లోయ 1
16. షిత్తీము లోయ 2
17. యాకోబులో వంకరతనము లేదు
18. యాకోబు
19. బలవంతులుగా మార్చే దేవుడు
20. మీరు దేవుని వ్యవసాయమునైయున్నారు

## ప్రసంగముల ఆడియో సి.డి.లు

1. పాపములో మరణించుట
2. పరిశుద్ధత గుర్చి దర్శనము
3. రమ్యమైన గుడారము
4. దహించు అగ్ని
5. ఆమె దీపము ఆరిపోదు
6. బలవంతుని చేతిలో
7. నా క్షేమానికి ఆధారం
8. నీవేమి ధరించితివి
9. పక్షి రాజు
10. అగ్ని జ్వాలలు
11. దీనమనస్సుతో చేసిన ప్రార్ధన
12. దైవ నడిపింపు
13. అంజూరపు చెట్టు
14. పరలోకపు అగ్ని , పాతాళపు అగ్ని
15. కలత చెందనివాడు
16. ఉధ్యానవనము
17. సిద్ధపాటు
18. క్షయబీజము అక్షయ బీజము
19. ఎండిన ఎడారిలో లేతమొక్క
20. గోపురము
21. జయము మనదే
22. లెబనోను సౌంధర్యం
23. దైవజనుని మాట వినుట

పాటల సి.డి ఒక్కటి 50రూ॥. ప్రసంగములు ఒక్కటి 30రూ॥ విసిడి, డివిడి ఒక్కటి 50రూ॥లు కావలసినవారు పోస్టు ద్వారా మనియార్డరు పంపి వీటిని పొందగలరు. పోస్టల్‌చార్జీలు అదనం.
మా అడ్రస్ ...

**Nissi Ministries, H.No. 1-3-132/A6**
**ShastriNagar, Nirmal-dist. 504106**
**Phone:08734-240147, 9390011485**

Regd. of Newspaper of India
TELTEL/2015/60909

Regd. No. ADB/012/2017-19
License to post on concessional rates

Printed matter

To,

# నిస్సీ మినిస్ట్రీస్

శాస్త్రీనగర్, నిర్మల్ 504106

ఫోన్ : 08734-240147, 9390011485

Website: www.nissiministries.co.in

Email ID: nissi.jayadwajamu@gmail.com

**Published By: M. Priyadarshini W/o M. jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**

**Edited & Owned by: Pastor. M. Jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**

**Printed at: Nissi Printing Press, Shastrinagar, Nirmal**